


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

మంగళవారం 10- 06 - 2025

4 పేజీలు




# తరగతి గదుల్లో దేశ భవిష్యత్తు నిర్మాణం

-:రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

పదో తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు

విద్యా వ్యవస్థలో నాణ్యత, ప్రమాణాలు పెంచేందుకు షైనింగ్ స్టార్స్ అవార్డులు అందిస్తున్నామన్న మంత్రి కందుల దుర్గేష్

172 మందిని అవార్డులతో సత్కరించిన మంత్రి కందుల దుర్గేష్

సాధారణ విద్యను పక్కనబెట్టి అవకాశాల గని అయిన క్వాంటం వ్యాలీని అభ్యసించాలని సూచన

విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కావద్దని, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని పిలుపు







**రాజమహేంద్రవరం జూన్ 9 మనం బ్యూరో** : ఒక దేశపు భవిష్యత్తు తరగతి గదిలో నిర్ణయించబడుతుందన్న వ్యాఖ్యలను గుర్తుచేస్తూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తూర్పుగోదావరి జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన 172 మంది విద్యార్థులను షైనింగ్ స్టార్స్ అవార్డులతో సత్కరించారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు సోమవారం రాజమహేంద్రవరం టి. నగర్, గోదావరి గట్టు సమీపంలోని శ్రీ త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి వేదికగా పదవ తరగతి, ఇంటర్ లో అత్యుత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమ మహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జలవనరుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని విద్యార్థులకు అవార్డులు అందించారు. విద్యా వ్యవస్థలో నాణ్యత, ప్రమాణాలు పెంచేందుకు అందిస్తున్న షైనింగ్ అవార్డులు అందుకున్న ప్రతి ఒక్క విద్యార్థికీ మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభకు అహర్నిశలు కృషి చేసిన విద్యాశాఖ అధ్యాపక బృందాన్ని, డీఈవోను, తల్లిదండ్రులను మంత్రి దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రజల కష్టాలు తీర్చేందుకు కృషి చేసి తాము కూడా ప్రతిభా పురస్కారం పొందాలనే స్ఫూర్తిని నేడు అవార్డులు అందుకుంటున్న విద్యార్థులు రగిలించారన్నారు. విద్యార్థులంతా సంపూర్ణంగా చదువులో నిమగ్నమై ప్రతిభ చూపడం ఆనందంగా ఉందన్నారు. నేటి ప్రపంచానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన మేరకు ప్రతి ఒక్కా హార్డ్ వర్క్ కాదు స్మార్ట్ వర్క్ చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అద్భుతమైన వాతావరణం సృష్టించిందన్నారు. మంచి విజన్ ఉన్న నాయకులు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రపంచం సాంకేతిక ప్రగతి సాధిస్తున్న నేపథ్యంలో కాలం చెల్లిన సాధారణ విద్యను పక్కనబెట్టి ఉపాధి అవకాశాలను కల్పించే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం వ్యాలీ తదితర టెక్నాలజీలను ఒడిసి పట్టుకోవాలని సూచించారు. వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రూ.2500 కోట్ల పెట్టుబడితో 2030 నాటికి 2 బిలియన్ ల క్వాంటం ఎకానమీ తద్వారా 5000 స్కిల్డ్ జాబ్స్ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులంతా తమ ప్రతిభను ఆయా రంగాల్లో మలుచుకుంటే భవిష్యత్ బాగుంటుందన్నారు. టెక్నాలజీ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు తనకు ఆదర్శమని సాక్షాత్తు ప్రధాన మంత్రి చెప్పిన మాటలను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఏ రంగంలో అయినా కొత్త రకమైన ఏ టెక్నాలజీ వచ్చినా ముందు ఏపీ నుండే ఆరంభం అవుతుందని తెలిపారు. నెట్ వర్కింగ్ రిపిట్, కటింగ్ హెచ్ టెక్నాలజీస్ ప్రభుత్వ విధానమని, ప్రతి విద్యార్థి దీన్ని అందిపుచ్చుకోవాలన్నారు.తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు వీలు కలుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో సరైన క్రీడామైదానాలు, టాయిలెట్లు లేని కారణంగా డ్రాపౌట్ సంఖ్య పెరిగిందన్నారు.. ఈ క్రమంలో ఆడపిల్లల అవసరాలు గుర్తించి ప్రభుత్వ బడుల్లో టాయిలెట్ల ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఆ అవసరాన్ని గుర్తించి ఏర్పాటు చేస్తోందన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. విద్యార్థులంతా బాగా చదువుకొని క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. వయసు పెరుగుతుందనే ఉద్దేశంతో విద్యార్థులు చెడు వ్యసనాలకు గురికావద్దని, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, బానిస కావొద్దని కోరారు. మత్తుపదార్థాలకు బానిసలైతే జీవితం నాశనమై భవిష్యత్ అంధకారం అవుతుందని వివరించారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలిగితే ఈ కార్యక్రమానికి సహకరించినవారవుతారన్నారు. కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహార్, శెట్టి బలిజ కార్పొరేషన్ సత్తిబాబు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కలెక్టర్ పి. ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ చిన రాముడు, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ అధికారులు, సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మానంద స్వాముల వారి మఠం సందర్శించిన కమలానంద భారతి స్వామి

## మఠం ఆస్తుల ఆక్రమణ ప్రయత్నా లను సాగనీయమన్న

## కమలానంద భారతి స్వామి





**జగ్గయ్యపేట జూన్ 9 మనం న్యూస్** దేవాలయాలు మఠాలు, సనాతన సంప్రదాయానికి ధర్మ పరిరక్షణకు ప్రతీకలని వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు పైన ఉందని కమలానంద భారతి స్వామి అన్నారు. జగ్గయ్యపేటలో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన బ్రహ్మానంద స్వాముల వారి మఠాన్ని కమలానంద భారతి స్వామి సోమవారం సందర్శించారు. మఠం చరిత్రను తదితర వివరాలను మఠం ధర్మాధికారి తేలిదేవరపల్లి భరద్వాజ శర్మ వివరించారు. ఈ సందర్భంగా కమలానంద భారతి స్వామి మాట్లాడుతూ 1886వ సంవత్సరంలో బ్రహ్మానంద స్వాములవారు శివాలయాన్ని ప్రతిష్ఠించారని 1894లో ఆయన సజీవ సమాధి అయినట్లు శాసనాల ద్వారాతెలుస్తోందని అన్నారు. ఈ మఠం ఎన్నో వైదిక కార్యక్రమాలకు వేదికగా నిలిచిందని అన్నారు. బ్రహ్మానంద స్వామి వారిమఠం కు సంబంధించిన ఆస్తులను కొందరు అన్యాక్రాంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు అన్న విషయంపై ఆయన మాట్లాడుతూ దేవాలయాల భూములు ఆశ్రమాలు మఠాల ఆస్తులను కాపాడేందుకు కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. ఎవరైనా మఠాలు ఆలయాల ఆస్తులను అన్యాక్రాంతం చేసుకోవడానికి ఆక్రమించడానికి ప్రయత్నిస్తే హిందూ సంఘాలు సంస్థలు వ్యక్తులు రక్షా కవచం ఆస్తుల పరిరక్షణకు నిలబడాలని స్వామీజీ పిలిపించారు. మఠాలు దేవాలయాలు ద్వారా జరిగే వైదిక కార్యక్రమాలు తో ఆ గ్రామం పట్టణం సుఖశాంతులతో వర్ధిల్లుతుందని స్వామీజీ అన్నారు. జగ్గయ్యపేటలో ఎందరో దాతలు ఉన్నారని అందున దానాలు చేయటంలో పేరెన్నిక కన్నా వైశ్యులు జగ్గయ్యపేటలో ఎన్నో దానధర్మాలు నిర్వహించార ని అలాంటి చోట ఆలయాల మఠం ల ఆస్తుల ఆక్రమణ ప్రయత్నాలు సాగనివ్వరాదని అన్నారు.

## ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం పై వదంతులు నమ్మవద్దు

**తాళ్లపూడి, 9 జూన్ (మనం న్యూస్ ):** ముద్రగడ పద్మనాభం పై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మవద్దు అని, అర్యోగం పై ఎవరూ భయపడవలసిన అవసరం లేదని, ముద్రగడ పద్మనాభం కు రాష్ట్ర లో వేల మంది ముద్రగడ అభిమానులు అండగా ఉన్నారు అని కాపు సంఘ ప్రతినిధి తోట రామ కృష్ణ తెలియ చేశారు. పెద్దేవం గ్రామ సర్పంచ్ తిరిగిపల్లి వెంకటరావు, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామ ప్రకాశం,జిల్లా కాపు సంఘం ఉపాధ్యక్షులు వనిమి రెడ్డి శ్రీనివాస్, చాముకూరి సత్య నారాయణ ముద్రగడ ను కలిసిన వారిలో ఉన్నారు.



## చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ సందర్భంగా జగ్గయ్యపేటలో భారీ ర్యాలీ

### ఆకట్టుకున్న మహిళల కోలాటం






**జగ్గయ్యపేట జూన్ 9 మనం న్యూస్** : జగ్గయ్యపేట పట్టణంలోని విజయ వాడ రోడ్డులో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చత్రపతి శివాజీ కాంస్య విగ్రహ నిర్మా ణ కమిటీ,హిందూ చైతన్య వేదిక ,ఆర్ఎస్ఎస్, ల ఆధ్వర్యంలో పట్టణంలోని పాతపేట గడ్డ వద్ద నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. దీనిలో కాషాయ జెండాలు కాషాయ తల పాగాలు ధరించి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ వందలాదిమందిర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు చిన్నారులుప్రదర్శించిన కోలాటం విశేషంగా ఆకర్షించింది.

# వర్మ తీరుపై రైతులు ఆగ్రహం





**కాకినాడ జూన్ 9 మనం న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గంలో టిడిపిజనసేన పార్టీల మధ్య రాజకీయ విభేదాలు హాట్ టాపిక్ గా మారాయి ఎక్కడ చూసినా తెల్లవారితే జనసేన టిడిపి మధ్య రాజకీయ పోరువినిపిస్తుంది వివరాల్లోకి వెళితే.2024 అసెంబ్లీ ఎన్నికల పోరులో జనసేన టిడిపి బిజెపి పార్టీలు జతకట్టి ఇక్కడ పొత్తుధర్మాన్ని అనుసరిస్తూ కూట మి అధిష్టానం పెద్దల ఆదేశాల మేర కు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ పొత్తు ధర్మంలో పిఠాపురం నియోజకవర్గం పవన్ కళ్యాణ్ గెలుపుకు మేమేకారకులు మంటూ చెప్పుకువస్తున్న టిడిపి తమ్ముళ్లు జన సైనికులు మధ్య ఆదిపత్య పోరు చుక్కలను తాకింది ఒకరిపై ఒకరు ఎన్నికల ముందే కత్తులు దూశారు ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం లో టిడిపిపార్టీ శిబిరం ఎదురుగా జనసేన బిజెపి పార్టీల శిబిరాలు ఎదురు ఎదురుగా ఏర్పాటు చేసుకుని. ఎన్నికల పోరులో ఎట్టకేలకుపిఠాపురం కోట పై,జనసేనజెండా రెపరెపలాడింది అప్పటినుండి ఇప్పటివరకు టిడిపి జనసేన పార్టీల మధ్య కీచులాట రోజు రోజుకి పిఠాపురం ప్రజలకు తలనొప్పిగా మారింది ఇటీవల యు కొత్తపల్లి మండలం రావువారి పోడు గ్రామంలో ఇసుక తవ్వకాలను పిఠాపురంతెలుగుదే శం పార్టీ మాజీ ఎమ్మెల్యే వర్మ అడ్డగించడంతో రావువారుపోడు రైతులు అక్కడ జనసేన పార్టీ కార్యకర్తలు వర్మ వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్మ ఇప్పటికే నియోజకవర్గంలో కనుమరుగయ్యే పరిస్థితి రావడంతో ఏమిచేయాలో తెలియ ని స్థితిలో తిరుగు తున్నాడని కొత్తపల్లి మండలం సముద్ర తీర ప్రాంతాల రైతులు జనసేన బిజెపి పార్టీల కార్యకర్తలు ఆరోపిస్తున్నా రు 2014లో స్వతంత్ర అభ్యర్థిగా పిఠాపురం గుర్జుపై జెండా ఎగరే సిన వర్మ పిఠాపురం ప్రజలకు ఏం చేశాడు చెప్పాలనిఅక్కడిప్రజలు ప్రశ్నిస్తు న్నారు. లేక వర్మ చేసిన పనులను ప్రజలకు వివరించమం టూరా అంటూ, యుకొత్తపల్లి మండలం తీరప్రాంతంప్రజలు మండిపడు తున్నారు ఇక్కడ రైతులు పొట్ట గడవక రెక్క ఆడితే గానిడొక్కాఆడని రైతులు తమ భూములలో ఇసుకను పేదల ఇంటిపునాదులకు అమ్ముకుంటుంటే వర్మకు వచ్చిన పోయి కాలం ఏంటని అక్కడ రైతులు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 2014 లో ఆయన శాసనసభ్యుడిగా చేసిన పని యు కొత్తపల్లి మండలంలో ఎన్ని చెరువులు ఎంత ఇసుక అమ్ము కున్నాడు ఎంత సంపద పోగేసు కున్నాడు. వర్మ కు తెలియదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు గొల్లప్రోలు మండలం కొడవలి చందుర్తి పోలవ రం పుష్కరకాలు వగొట్లపై. ఖనిజ సంపదను మీరు మీ కుటుంబ సభ్యులు అడ్డగోలుగా దోచు కోలేదని రైతులు జనసైనికులు వర్మను ప్రశ్నిస్తున్నారు. అలాగే 2014, 2019 వరకు. గొల్లప్రోలు మండలలో మీరు తవ్వించిన చెరువులు తాటిపర్తి కొడవలి వన్నెపూడి ఇలాంటి గ్రామీణ ప్రాంతాలలో చెరువులు దుస్థితి ఈనాటికి మెరుగు పడిన దాఖలాలు లేవన్నారు. వర్షాలు పడే సమయంలో చెరువుల్లో పెద్దపెద్ద గ్రావిల్ గుంతలు లో నీరు చేరి ఉండడంతో ఎన్నో నోరు లేని మూగజీవాలు ఆ గుంతల్లో పడి ప్రాణాలు కోల్పోయాయి అలాగే ఎంతో మంది గ్రామస్తులు విద్యార్థు లు మీరు సాగించిన గ్రావిల్ దందాలువలన అసువులు. బాచా రని. యు కొత్తపల్లి మండలం రావు వారి పోడు రైతులు గొల్లప్రోలు పట్టణానికి చెందిన జనసేన బిజెపి పార్టీల కార్యకర్తలు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ చేసిన పనులు గుర్తు తెచ్చుకోవాలని అన్నారు ఇకనైనామార్పు తెచ్చుకుని .ప్రజలను తప్పుదారి పట్టించవద్దని జనసేన పార్టీ నాయకులు రైతులు వర్మ తీరుపై విమర్శాస్త్రాలు సంధించారు. అలాగే భగవంతుడు వర్మకు మంచి బుద్ధి ప్రసాదించి రాజకీయపరంగా ప్రజలకు మెరుగైన సేవలుఅందించే శక్తిని ప్రసాదించాలని ఇక్కడ రైతులు ప్రజలు భగవంతుని ప్రార్థిస్తున్నారు.

# రాపిడో కార్యకలాపాలు విస్తరణ

## రాపిడో ద్వారా 9 మిలియన్ల మందికి ఉద్యోగ అవకాశాలు

**రాజమహేంద్రవరం, జూన్ 09, మనం న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ రైడ్‌హైలింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన రాపిడో, ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా, 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ మరియు ఆటో సేవలను ప్రారంభించిందని రాపిడో సంస్థ ప్రాంతీయ ప్రతినిధి పవన్ గుంటుపల్లి అన్నారు. ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదనపల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం మరియు తాడిపత్రి నగరాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తుందన్నారు. ఈ కీలకమైన మైలురాయి ద్వారా, రాపిడో ఆంధ్రప్రదేశ్‌లో సౌకర్యవంతమైన, సరసమైన మరియు అందుబాటులో ఉండే ప్రథమ మరియు తుదిమైల రవాణా కోసం వినియోగదారుల ఆదరణ పొందుతున్న ప్రముఖ ప్లాట్‌ఫారమ్‌గా తన స్థానాన్ని మరింత బలపరిచిందన్నారు. ఇది దేశవ్యాప్తంగా 500 నగరాల్లో సేవలు విస్తరించాలని రాపిడో లక్ష్యంగా పెట్టుకున్న దిశలో ముందుగడ స్థానిక రవాణా వ్యవస్థలను రూపుమాపడంలో సంస్థ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. గిగ్ ఎకానమీకి అండగా ఉంటున్న దేశాల్లో ఒకటిగా భారతదేశంలో రాపిడో ఇప్పటికే దేశవ్యాప్తంగా 9 మిలియన్లకు పైగా ఉద్యోగాలను సృష్టించిందని, ఈ విస్తరణతో, కంపెనీ 1 లక్ష కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించి, స్థానికులకు ఆర్థిక స్వాతంత్ర్యం, సౌకర్యవంతమైన సంపాదన సామర్థ్యాన్ని అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు. రాపిడో ప్రస్తుతం రోజుకు 4 మిలియన్లకు పైగా రైడ్‌లను అందిస్తుందని, దేశంలోని ప్రముఖ రైడ్-హెయిలింగ్ ప్లాట్‌ఫామ్‌గా తన స్థానాన్ని పటిష్టం చేసుకుందన్నారు. ఈ సేవలు అందుబాటులోకి రావడంతో స్థానికులు ఇప్పుడు రాపిడో యాప్‌పై ఆధారపడవచ్చు అని, పనికి వెళ్లడం, సమీపంలోని ప్రజా రవాణా కేంద్రాల వరకు వెళ్లగలగడం, లేదా పట్టణంలోని యా ప్రాంతాలకు తేలికగా వెళ్లేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజలకు నమ్మదగిన రవాణా సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, వారు తమ పట్టణాల్లో చక్కగా ప్రయాణించగలిగే విధానాన్ని మెరుగుపరచడానికీ దోహదపడుతుందని, కేవలం రవాణాతో పాటు, ఈ ప్రారంభం ద్వారా వందలాది మంది స్థానిక యువతకు జీవనోపాధి అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. ఇప్పుడు వారు రాపిడో క్యాప్టెన్లుగా చేరి ఆదాయం పొందగలుగుతారని, ప్రయాణికులను స్థానిక క్యాప్టెన్లతో కలిపించడం ద్వారా మేము రవాణా ప్రత్యామ్నాయాలను మెరుగుపరచడమే కాదు, స్థానిక ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

# నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాం..సుందరంగా తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ 42వ డివిజన్లో బీటీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన



**రాజమహేంద్రవరం, జూన్ 09, మనం న్యూస్ :** నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే సుందరమైన నగరాన్ని ప్రజలు చూస్తారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 42వ డివిజన్ ఎల్ బి శాస్త్రి మార్గంలో రూ. 35 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో ఏ ప్రాంతంలో చూసినా ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజల ఆలోచనలకు తగ్గట్టు వారికి ఏ అభివృద్ధి కావాలో ఆ పనులు మాత్రమే చేయడం జరుగుతోందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలో సుమారు రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నగరాభివృద్ధే ధ్యేయంగా తాము పని చేస్తున్నామన్నారు. రాజమండ్రి సిటీలో అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రోడ్లు కాలువలు నిర్మిస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జెఎన్ రోడ్డు వంటి ప్రధాన మార్గాల్లోనే అవసరం లేక పోయినా డివైడర్లు, ఫుట్ పాత్ లు నిర్మించారని మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన పదకొండు నెలల్లో తాము మార్పు చేసి చూపించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. రాజమండ్రి నగర ప్రజల 15 ఏళ్ళ కల సాకారం చేసేందుకు గోదావరి గట్టున రివర్ ఫ్రంట్ పనులు జరుగుతున్నాయన్నారు. నగరంలోని 35 పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం కోసం తాము కృషి చేస్తున్నామన్నారు. ఏది ఏమైనా గ్రీన్ రాజమండ్రి - ఆరోగ్య రాజమండ్రిని ప్రజలు త్వరలోనే చూస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పార్కుల అభివృద్ధి పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాజమండ్రి చరిత్ర భవిష్యత్తులో నిలిచిపోయేలా కూటమి అభివృద్ధి పనులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాశి నవీన్ కుమార్, డివిజన్ ఇంచార్జ్ మళ్ల వెంకట రాజు, కెవి శ్రీనివాస్, సావిత్రి, వానపల్లి శ్రీనివాస్, కొండబాబు, మహబూబ్ ఖాన్, సలాది ఆనంద్, జవ్వాది మురళి, పాలవలస భద్రం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ - ఐపిఎస్ లు జైలుకు వెళ్ళటం అవినీతికి పరాకాష్ట

## రాజకీయ కనుసైగలో పోలీస్ అరాచకాలు .. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, జూన్ 09, మనం న్యూస్ :** నేర రహిత ఆంధ్రప్రదేశ్ ను సాధిద్దాం.. కదలి రండి అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ యువతకు పిలుపునిచ్చారు. భారతదేశంలోనే అత్యంత విలువైన విద్యా అర్హత గల యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యు పి ఎస్ సి) పరీక్షల్లో ఉత్తిర్నులై ఐఏఎస్ - ఐపిఎస్ భారతదేశంలోనే అతి విలువైన గౌరవ ప్రదమైనవని, అటువంటి అత్యున్నత గల హెూదాలను సాధించి ప్రజలకు, సమాజానికి సేవలు చేయకుండా రాజకీయ అధికారులకు , అవినీతి సంపదకు బానిసలుగా మారి పోవటం బాదాకరమన్నారు. ఎంతో లక్ష్య సాధనతో ఉన్నత చదువులు చదివి ఐ ఏ ఎస్ - ఐ పి ఎస్ ఉద్యోగాలు సాధించుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన ఉన్నత అధికారులు రాజకీయ నేతలు, పాలకులకు బానిసలుగా మారి వారి అవినీతి కుంబకోణాల్లో భాగస్వాలుగా మారుతున్నారన్నారు. ప్రభుత్వాలు మారి నప్పుడల్లా గత ప్రభుత్వంలో అధికార దుర్వినియోగంతో అవినీతి పరులుగా పేరు గాంచిన అధికారులను ఏరి ఏరి మరి జైళ్ళ కు పంపుతున్నారు. పోలీస్ శాఖ పనితీరు ఒక విధంగా వుంటే రెవిన్యూ శాఖ పనితీరు మరో విధంగా వుంటుందని , రైతులు , భూ స్వాములు రెవిన్యూ శాఖ పనితీరుకు బేంబేలెత్తి పోతున్నారు. రెవిన్యూ అధికార నేరాలకు అంతు లేకుండా పోతుంది. రెవిన్యూ శాఖలో అత్యధిక శాతం అధికార దుర్వినియోగ నేరాలే కొనసాగుతున్నాయి అనటంలో సందేహం లేదన్నారు. ఈ సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించగా అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ సిమ్మా దుర్గారావు , ఎమ్ డి హుస్సేన్, దుడ్డే సురేష్ , వాడపల్లి జ్యోతిష్ , కారుమూరి యుగంధర్, ఆకుల మణికాంత్ , సుంకర వెంకట భాస్కర రంగారావు, చల్లా సాంబశివరావు , వాకాటి అచ్యుతరావు , చల్లా అఖిల్ , వాకాటి బాల ఆదిత్య నాగేంద్ర , చల్లా వంశీ , అడపా శేషగిరి , మాసా అప్పాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాలు తొలగించినా యధా విధిగావిధులు

## ఆదర్శంగా నిలిచిన తాపీమేస్త్రి మాణిక్యం





**పాలకొల్లు, జూన్ 9,మనం ప్రతినిధి :** అవయవాలు అన్నీ బాగుండి ఏ పనికి వెళ్లకుండా మొబైల్ ఫోన్లతో కాలం గడిపేస్తున్న ఎందరో బద్దకస్తులను మనం చూస్తున్నాం. అలాగే ఎలాంటి చిన్న అవయవ లోపం ఏర్పడ్డ ఆ వంక పెట్టుకుని ఇంటికి పరిమితమై పోతున్న మరికొందరిని చూస్తుంటాం. పైన చెప్పిన రెండు కోవలకు భిన్నంగా ఉంటారు పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం నేరేడుమిల్లి గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి నామన మాణిక్యం. ఆయన వివరములు ఇలా ఉన్నాయి.తాపీ మేస్త్రిగా గుర్తింపు పొంది 60 మంది వర్కర్స్ తో ఎన్నో అపార్ట్మెంట్ భవనాలు నిర్మించిన ఘనత ఆయనది. 2024 లో జరిగిన కారు ప్రమాదం ఆయన జీవితాన్ని చిన్నాభిన్నం చేసింది. రోడ్డు పక్కనే ఆగి ఉన్న మాణిక్యం పైకి సుమో కారు దూసుకొచ్చి అతను కుడికాలు ను కాలు పైకి ఎక్కేసింది . దీంతో ఆయన కుడి మోకాలు నుజ్జయిపోయింది. దీంతో ఆ మోకాలు కింద నుంచి డాక్టర్ లు తొలగించి వేశారు.

**మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన మాణిక్యం:**

కుడుకాలు మోకాలు క్రింది వరకు తొలగించి న ప్పటికీ మాణిక్యం అధైర్యం తో కుంగిపోకుండా మొక్కవోని ధైర్యంతో యధావిధిగా ముందుకు సాగుతున్నారు. కృత్రిమ కాలు తయారీదారు అయిన సదాశివమూర్తి నుంచి మోకాలు కింద వరకు కృత్రిమ కాలనీ తయారు చేయించుకుని తాపీ మేస్త్రిగా విధులు నిర్వ హిస్తున్నారు. చిన్నాచితక అంగవైకల్యం ఉన్న వారు ఆశ్చర్యపడే విధంగా మాణిక్యం యధావిధిగా తాపీ పని విధులు నిర్వహించుకుంటూ సంపాదన చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మాణిక్యం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.పలువురి అభినందనలు కూడా మాణిక్యం పొందుతున్నారు.

## అన్ అకాడమీ విద్యార్థి ఉజ్వల్ కేసరికి జేఈఈలో ఆలిండియా 5వ ర్యాంక్



**గాంధీ నగర్ జూన్ 9 మనం న్యూస్:** భారతదేశంలోని అత్యంత కఠినమైన పరీక్షల్లో ఒకటైన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాల్లో అన్ అకాడమీ సరికొత్త విజయాల్ని నమోదు చేసింది. 4129 మందికి పైగా అన్ అకాడమీ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ లో ఉత్తీర్ణులయ్యారు. సరైన మార్గదర్శకత్వం, కృషి, సాంకేతికతతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్ అకాడమీ విద్యార్థులు నిరూపించారు. అన్ అకాడమీ విద్యార్థి ఉజ్వల్ కేసరి ఆల్ ఇండియా 5వ ర్యాంక్ సాధించాడు. అతనితో పాటు, 18 మంది అన్ అకాడమీ విద్యార్థులు టాప్ 100లో ర్యాంకులు సాధించారని అన్ అకాడమీ సహ వ్యవస్థాపకుడు సుమిత్ జైన్ తెలిపారు.

## భారీ నకిలీ పురుగుమందుల ముఠా గుట్టు రట్టు



**గుంటూరు జూన్ 9 మనం న్యూస్:** భారీ స్థాయి నకిలీ పురుగుమందుల ముఠాలో కీలక నిందితుల్లో ఒకరైన రాజేంద్ర చెచానీ అలియాస్ రాజు చెచానీని తెలంగాణ పోలీసులు అరెస్టు చేశారు. 2025 మే 28న రాజేంద్రను రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ జిల్లా బస్సీ గ్రామంలోని అతని ఫాంహౌస్‌లో, స్థానిక పోలీసుల సహాయంతో పట్టుకున్నారు. భారత వ్యవసాయ రంగంలో తీవ్ర స్థాయిలో పెరుగుతున్న నకిలీ పురుగుమందుల సమస్యను ఈ కేసు బైటపెట్టింది. ఇలాంటి నకిలీల వల్ల అమాయక రైతులు మోసపోతున్న ఉదంతాలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి. అచ్చం సిసలైన బ్రాండ్లలాగా కనిపించే ప్యాకింగ్‌తో ఉండే ఈ నకిలీ రసాయనాల్లోని హానికరమైన లేదా ప్రభావం చూపని ముడిపదార్థాల వల్ల అనేక సందర్భాల్లో పంటలకు నష్టం వాటిల్లడం, దిగుబడులు తగ్గిపోవడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజా అరెస్ట్ అనేది, పలు రాష్ట్రాల్లో విస్తరించిన నకిలీ పురుగుమందుల సరఫరా వ్యవస్థను గణనీయంగా దెబ్బతీసే అవకాశం ఉంది. చెచానీకి బస్సీలో మహేశ్వరి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ పేరిట షాపు కూడా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది.

## ఆంధ్రప్రదేశ్‌లో రాపిడో కార్యకలాపాల విస్తరణ

**గుంటూరు జూన్ 9 మనం న్యూస్: ప్రముఖ** రైడ్‌హైలింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన రాపిడో, ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా, 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ, ఆటో సేవలను ప్రారంభించింది. ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదనపల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం, తాడిపత్రి నగరాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తున్నది. ఈ కీలకమైన మైలురాయి ద్వారా, రాపిడో ఆంధ్రప్రదేశ్‌లో సౌకర్యవంతమైన, సరసమైన, అందుబాటులో ఉండే ప్రథమ, తుది మైలు రవాణా కోసం వినియోగదారుల ఆదరణ పొందుతున్న ప్రముఖ ప్లాట్‌ఫారమ్‌గా తన స్థానాన్ని మరింత బలపరిచింది.ఇది దేశవ్యాప్తంగా 500 నగరాల్లో సేవలు విస్తరించాలని రాపిడో లక్ష్యంగా పెట్టుకున్న దిశలో ముందుగడ స్థానిక రవాణా వ్యవస్థలను రూపుమాపడంలో సంస్థ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది.

## 30 లీటర్లు నాటు సారా స్వాధీనం

### వ్యక్తి అరెస్టు

**గొల్లప్రోలు, జూన్ 9 మనం న్యూస్ :** నాటు సారా తరలిస్తున్న ఒక వ్యక్తిని సోమవారం అరెస్ట్ చేసిన పోలీసులు అతడి వద్ద నుండి 30 లీటర్లు నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. వివరాలు పరిశీలిస్తే... గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన పెదపాటి రాంబాబు గడచిన కొంత కాలంగా సారా అమ్మకాలు సాగిస్తున్నాడు.ముందుగా అందిన సమాచారం మేరకు గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు సారాతో మోటార్ సైకిల్ పై వెళుతున్న రాంబాబు కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. పిఠాపురం నుండి మోటార్ సైకిల్ పై దుర్గాడ గ్రామానికి సారా తరలిస్తుండగా అరెస్ట్ చేసిన పోలీసులు అతని వద్ద నుండి 30 లీటర్ల సారా, మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు.వాహనాలు తనిఖీ చేస్తుండగా సారతో రాంబాబు పట్టుబడినట్లు గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, రిమాండ్ రిపోర్ట్ తో సహా పిఠాపురం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.

## గొల్లప్రోలులో భారీ అన్న సమారాధన

### అధిక సంఖ్యలో భక్తజనం





**గొల్లప్రోలు జూన్ 9 మనం న్యూస్ :**గొల్లప్రోలు పట్నం రైల్వేటేషన్ సమీపంలో కొలువుతీరియున్న శ్రీ పాదాభిక అమ్మవారి తృతీయ వార్షికోత్సవం.సందర్భంగా సోమ వారం ఆలయ కమిటీ అధ్యక్షుడు వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ మాజీ సభ్యుడుమొగలి అయ్యా రావు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి గొల్లప్రోలు మహా అన్నదానంనిర్వహించడం జరిగిం ది ఈ అన్నసమారాధన కార్యక్ర మానికి మండుట ఎండను సైతం ప్రజలు లెక్కచేయకుండా మహా అన్నదానకార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మిగిలిన కమిటీ సభ్యులు అన్న సమారాధనలో భక్తులకు ఎటువం టి అసౌకర్యము కలగకుండా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రసిద్ధిగాంచిననూకాంబిక అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంపత్తు లు అందించిన వారిలో గలిపల్లి కుటుంబ సభ్యులు చిన్న కొండ పెద్ద కొండ ప్రముఖ పారిశ్రామికవేత్త. గొల్లపల్లి చిన్న బాబి పెద్ద బాబి మొగలి ప్రభాకర్ రావు కూరాకుల గాజుల మామిడాలవారికుటుంబ సభ్యులు సైతంపాల్గొని అమ్మవా రి మహెూత్సవ ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.

## యోగా పై అవగాహన కార్యక్రమం

### జంగారెడ్డిగూడెంలో యోగా పై అవగాహన ర్యాలీ



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 9 మనం న్యూస్ :** యోగా చేయడం వలన మానసిక ప్రశాంత లభిస్తుందిమనసు ఉల్లాసంగా ఉంటుందనిఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందనిరేపు మద్ది ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భారీ ఎత్తున యోగా ఏర్పాట్లు చేస్తున్నారని కావునా ఈ యోగా కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొంద్రెడ్డి కిషోర్ కోరారు. యోగ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరు కానున్న కలెక్టర్ వెట్రి సెల్వ జేసీ ధాత్రి రెడ్డి ఎస్పీ ప్రతాప్ కిషోర్ యోగా ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో రమణ తహసీల్దార్ స్లీవ జోజీ మున్సిపల్ కమిషనర్ వెంకటరమణటిడిపి పట్టణ అధ్యక్షులు కొంద్రెడ్డి కిషోర్ సీనియర్ నాయకులు పరిమి సత్యనారాయణ రావూరి కృష్ణ బిజెపి నాయకులు బ్రహ్మాజీ తదితర కూటమి నేతలు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో 7 వారాల ప్రదక్షిణలు



**పాలకొల్లు, జూన్ 9,మనం ప్రతి నిధి** శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం,పాలకొల్లు మొట్టమొదటిసారిగా ఈరోజు ఏడు సోమవారములు 7 మారేడు దళములతో ప్రదక్షిణలు చేసి శ్రీ స్వామివారికి సమర్పించినట్లయితే.. కోరుకున్న కోర్కెలు తీర్చే విధముగా అర్చక స్వామి , మరియు ధార్మిక సిబ్బంది వారు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రవేశపెట్టినందున సోమవారం సుమారు 1200 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు. ఈ ప్రదక్షిణ కార్యక్రమములు నుండి ప్రతి సోమవారం నిరంతరము జరిగే విధముగా ఏర్పాటు చేయుచున్నాము.అని ఈఓ ఎం శ్రీనివాస్ తెలిపారు.

# బ్రహ్మానంద స్వాముల వారి మఠం సందర్శించిన కమలానంద భారతి స్వామి

## మఠం ఆస్తుల ఆక్రమణ ప్రయత్నా లను సాగనీయమన్న కమలానంద భారతి స్వామి





**జగ్గయ్యపేట జూన్ 9 మనం న్యూస్:** దేవాలయాలు మఠాలు, సనాతన సంప్రదాయానికి ధర్మ పరిరక్షణకు ప్రతీకలని వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు పైన ఉందని కమలానంద భారతి స్వామి అన్నారు. జగ్గయ్యపేటలో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన బ్రహ్మానంద స్వాముల వారి మఠాన్ని కమలానంద భారతి స్వామి సోమవారం సందర్శించారు. మఠం చరిత్రను తదితర వివరాలను మఠం ధర్మాధికారి తేలిదేవరపల్లి భరద్వాజ శర్మ వివరించారు. ఈ సందర్భంగా కమలానంద భారతి స్వామి మాట్లాడుతూ 1886వ సంవత్సరంలో బ్రహ్మానంద స్వాములవారు శివాలయాన్ని ప్రతిష్టించారని 1894లో ఆయన సజీవ సమాధి అయినట్లు శాసనాల ద్వారాతెలుస్తోందని అన్నారు. ఈ మఠం ఎన్నో వైదిక కార్యక్రమాలకు వేదికగా నిలిచిందని అన్నారు.బ్రహ్మానంద స్వామి వారిమఠం కు సంబంధించిన ఆస్తులను కొందరు అన్యాక్రాంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు అన్న విషయంపై ఆయన మాట్లాడుతూ దేవాలయాల భూములు ఆశ్రమాలు మఠాల ఆస్తులను కాపాడేందుకు కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. ఎవరైనా మఠాలు ఆలయాల ఆస్తులను అన్యాక్రాంతం చేసుకోవడానికి ఆక్రమించడానికి ప్రయత్నిస్తే హిందూ సంఘాలు సంస్థలు వ్యక్తులు రక్షా కవచం ఆస్తుల పరిరక్షణకు నిలబడాలని స్వామీజీ పిలిపించారు. మఠాలు దేవాలయాలు ద్వారా జరిగే వైదిక కార్యక్రమాలు తో ఆ గ్రామం పట్టణం సుఖశాంతులతో వర్ధిల్లుతుందని స్వామీజీ అన్నారు. జగ్గయ్యపేటలో ఎందరో దాతలు ఉన్నారని అందున దానాలు చేయటంలో పేరెన్నిక కన్నా వైశ్యులు జగ్గయ్యపేటలో ఎన్నో దానధర్మాలు నిర్వహించార ని అలాంటి చోట ఆలయాల మఠం ల ఆస్తుల ఆక్రమణ ప్రయత్నాలు సాగనివ్వరాదని అన్నారు.

# యోగాంధ్ర పై అవగాహన ర్యాలీ




**కొయ్యలగూడెం జూన్ 09 మనం ప్రతినిది** :మండలంలోని ప్రతి ఒక్కరికి యోగా ఆంధ్ర పై అవగాహన కలిగి ఉండాలని మండల ఎంపీడీవో కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు అవగాహన ర్యాలీని నిర్వహించిన రాష్ట్ర మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ ప్రతి మనిషిలోని మానసిక ఒత్తిడి తీసివేసి ప్రశాంతమైన ఆలోచనలతో మెదడుపై ఒత్తిడి భారం తగ్గే విధంగా యోగా చేస్తుందని కావున ప్రతి ఒక్కరు యోగాపై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాన్ని చేసి ప్రజల్లో చైతన్యాన్ని పెంచాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,కూటమి నాయకులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం...

## చెరుకూరి శ్రీనివాస్ బాబు, ఎంపిడిఓ పోలవరం..





**పోలవరం,జూన్ 9 మనం న్యూస్** :యోగాతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందని, యోగ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకుని నిరంతరం యోగా సాధన చేయాలని పోలవరం ఎంపీడీవో చెరుకూరి శ్రీనివాస్ బాబు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో, కచ్చేరి జంక్షన్ లో ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో అధికారులు , సిబ్బంది నాయకులు యోగాసనాలు వేసి ర్యాలీ నిర్వహించి మానవహారం గా ఏర్పడి ప్రజలకు యోగా ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యోగా చేయడం ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో యోగను ఒక భాగంగా మార్చుకోవాలి అన్నారు. నిరంతరం యోగా చేయడం వల్ల పలు రుగ్మతలకు దూరంగా ఉండటమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతాయి అన్నారు. యోగ పై అవగాహన కల్పించేందుకు మండల వ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేసే విధంగా నెలరోజులపాటు యోగ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కంభంపాటి శ్రీనివాస్, ఈవోపీఆర్డి యు రాజారావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, కొత్తూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, జనసేన మండల ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్, టిడిపి పోలవరం ఆర్గనైజింగ్ సెక్రటరీ మంగిన కొండ, మండల పరిషత్ ఎన్ఆర్ఈజీఎస్ , పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీ కొని వ్యక్తి మృతి



**కొయ్యలగూడెం జూన్ 09 మనం ప్రతినిధి:** మండలంలోని నీలాలమ్మ గుడి సమీపంలో కారు ఢీ కొని రాపాక కళ్యాణ్ (26) వ్యక్తి మృతి.ఎస్సై వి.చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని యర్రంపేట గ్రామానికి చెందిన రాపాక కళ్యాణ్ జంగారెడ్డిగూడెం నుంచి రాత్రి 9 గంటల సమయంలో తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై తన స్వగ్రామమైన యర్రంపేట వస్తూ ఉండగా ఏపీ39ఎం.యు3444 నంబర్ గల కారు ఢీ కొట్టడంతో మృతునికి తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ ద్వారా జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.చంద్రశేఖర్ తెలియజేశారు.

# ఎంసెట్ ఎంట్రన్స్ లో ఉత్తమ ర్యాంకుల సాధించిన కరిబండి విద్యార్థులు



**తాళ్లపూడి, జూన్ 9, మనం న్యూస్** : తాళ్లపూడి లో గల కరిబండి విద్య సంస్థలు లో ఎస్.కె.జి.ఆర్ మరియు ఎస్.ఎస్.కె జూనియర్ కాలేజ్ లో ఎంసెట్ వ్రాసిన విద్యార్థుల్లో నలుగురు ఉత్తమ ర్యాంక్ సాధించారు. ఆకుల నాగ సాయి అఖిల్ 3151 ర్యాంక్ సాధించి అందరి అభినందనలు అందుకున్నాడు. జి.స్వరూప, అంజన, శ్రీహరి కూడా ర్యాంక్ లను సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కరిబండి గనిరాజు, డైరెక్టర్ త్రినాధ స్వామి, సెక్రటరీ రామకృష్ణ సర్వారాయుడు, ప్రిన్సిపాల్ మురళి, యం. శ్రీధర్ మాస్టర్ విద్యార్థులను అభినందించారు.


# విద్యార్థుల ప్రతిభకు ప్రభుత్వ ప్రోత్సాహం



**తాళ్లపూడి, జూన్ 9 మనం న్యూస్ :** ఇటీవల విడుదలైన 2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డు ద్వారా సత్కరించి నగదు 20 వేలు, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ తో ప్రోత్సహించారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆధ్వర్యంలో సోమవారం రాజమండ్రి శ్రీ త్యాగరాజ నారాయణ సేవా సమితి ప్రాంగణంలో షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ప్రధాన చేశారు. మండలంలోని తాళ్లపూడి లో మాంటిస్సోరి హైస్కూల్ నుండి శిరిగినీడి సత్యదేవ్, చెరుకు సుమాంజలి, బండారు మేఘన, కూన రేణుక, మేకా లక్ష్మీ భవ్య లను మంత్రి నిమ్మల రామానాయుడు షైనింగ్ స్టార్స్ ప్రతిభ పురస్కారంతో సత్కరించారు. కరస్పాండెంట్ వివి అనీష్ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు, మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ మాజీ మంత్రి కె.ఎస్ జవహర్, రాజమహేంద్రవరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బాల రామకృష్ణ, అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జాయింట్ కలెక్టర్ చిన రాముడు, మున్సిపల్ కమిషనర్ శ్రీ నికేతన్, పలువురు విద్యాశాఖ అధికారులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాలనీవాసుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి





**కొయ్యలగూడెం జూన్ 09 మనం ప్రతినిధి:** మండలంలోని మత్స్యకారుల ఇల్ల నిర్మాణ సమస్య పరిష్కరించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జగనన్న కాలనీలో సిపిఐ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆంజనేయరాజు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి పేద ప్రజలకు ఇచ్చిన,ఇళ్ల స్థలాలలో ఇల్లు నిర్మించుకోవడానికి పేద ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండలంలో పరింపూడి రెవెన్యూ పరిధిలో కొయ్యలగూడెం గ్రామ శివారు మత్స్యకారుల ఏరియా నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో 188 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ళు కూడా మంజూరు చేశారని పేద ప్రజలు ఇల్లు నిర్మించుకోవడానికి నీరు లేక, సమయానికి కరెంటు లేక,ఇల్లు నిర్మించుకోవడానికి,లారీలలో మెటీరియల్ తీసుకు వెళ్లాలన్న అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ కాలనీలో బోరు కూడా ఉన్నాదని కానీ బోరు పనిచెయ్యడం లేదని,ఇంటికొక పైపు ఉన్నప్పటికీ నీరు రావడంలేదని, సంబంధిత ప్రభుత్వ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినప్పటికీ, వారు వచ్చి ఫోటోలు తీసుకొని వెళుతున్నారని తప్ప తమ సమస్యకు మాత్రం పరిష్కారం కావడం లేదని కాలనీకి చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టినప్పటికీ పునాదులలోనే నిలిచి పోయాయని, విష సర్పాలు, విష పురుగులతో విద్యుత్ కాంతులు లేక భయభ్రాంతులకు గురికావాల్సి వస్తుందని,ఈ కాలనీకి బయ్యనగూడెం సబ్ స్టేషన్ నుంచి విద్యుత్తు సప్లై అవుతూ ఉంటుందని, విద్యుత్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతాదో తెలియడం లేదని,గాలివీచిన, వర్షం వచ్చినా మూడు రోజులపాటు కరెంటు ఉండదని,కాలనీలో సీసీ రహదారులు కూడా లేవని,వర్షం వస్తే నడవడానికి వీలు లేకుండా రోడ్లు బంధతో దర్శనం ఇస్తాయని కాలనీ అంతా తుప్పలతో నిండిపోయి ఉన్నదని సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి కాలనీ ప్రజలకు వారి సమస్యలపై పరిష్కార మార్గం చూపాలని,లేనిపక్షంలో సిపిఐ పార్టీ తరఫున ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని ఆంజనేయరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో షేక్ ఇస్మాయిల్,కొప్పర్తి శివ,చల్లారి నాగరాజు,మిరియాల రమేష్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని బలోపేతం చెయ్యడమే ప్రభుత్వ ధ్యేయం

- విద్యా రంగంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవం..
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రి కందుల దుర్గేష్










**రాజమహేంద్రవరం, జూన్ 09, మనం న్యూస్ :** విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విద్యారంగాన్ని బలోపేతం చేయటమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్చార్జి %ఛ% జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ లు పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం శ్రీ త్యాగరాజు నారాయణ సేవా దాస సమితి హాల్ లో వేడుకగా జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వాటి నుంచి విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. విద్యారంగానికి అత్యధికంగా నిధులను మంజూరు చేస్తూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోందని చెప్పారు. విద్య అనేది ఆస్తి వలే వారసత్వంగా రాదని, శ్రద్ధ తో నేర్చుకోవాలన్నారు. పంచే కొద్దీ పెరిగేది విద్య మాత్రమే నని, అది మన నుంచి ఎవరూ దొంగిలించలేని ఒక అమూల్యమైన సంపదని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,088 మందికి, తూర్పుగోదావరి జిల్లాలో 169 మందికి షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రదానం చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఉన్నత విద్య కోసం పొరుగు రాష్ట్రాలకు మన విద్యార్థులు తరలి వెళ్లే వారిని, ఈ పరిస్థితిని నివారించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకేసారి 300 ఇంజనీరింగ్ కళాశాలలు ప్రారంభించారని చెప్పారు. సైబరాబాద్ ను సాఫ్ట్వేర్ కు పర్యాయపదంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ ప్రతి విషయంలో దూరదృష్టి తో వ్యవహరిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం అందించిన ధర కంటే తక్కువ ధరకే నాణ్యమైన విద్యాసామగ్రి అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కూడా చేస్తున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించనున్నామని తెలియజేశారు. విద్యార్థులను ప్రోత్సహించే దిశలో జిల్లాలోని 19 మండలాల్లో, మండలానికి ఆరుగురు చొప్పున విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అవార్డుతో పాటు 20 వేల నగదు పారితోషకము, మెడల్, ప్రశంసా పత్రం అందజేస్తున్నామని తెలియజేశారు. గత విద్యా సంవత్సరంలో విద్యారంగంలో జిల్లా 23వ స్థానంలో ఉండేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో 6వ స్థానానికి చేరుకుందని, ఇది విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విద్యార్థుల నుంచి రాజకీయ నాయకులు స్ఫూర్తి పొందాలని చెప్పారు. విద్యార్థులు అవార్డులు పొందిన తరహాలోనే ప్రజాసేవలో తమకి ప్రతిభ పురస్కారాలు దక్కాలని ఆకాంక్షించారు. విద్యార్థులు విద్య తో పాటు క్రమశిక్షణతో మొలగాలని అప్పుడే వారు ఉన్నత స్థానంలో నిలుస్తారని మంత్రి పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి చదువే ఏకైక లక్ష్యంగా ఉండాలని అన్నారు. "హార్డ్ వర్క్" కాదు "స్మార్ట్ వర్క్" కావాలి అనే నినాదంతో ప్రతి రంగంలోనూ సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు. సాధారణ విద్యకు కాలం చెల్లిందని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలని సూచించారు.

రెండు బిలియన్ల క్వాంటం ఎకానమీని, 5వేల నైపుణ్య ఉద్యోగాల సృష్టికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు ఆదర్శమని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోది అమరావతి పర్యటనలో చెప్పారని గుర్తు చేశారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం పై (కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ) దృష్టి సారించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అనువైన వాతావరణం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గత విద్యా సంవత్సరంలో జిల్లా 23వ స్థానంలో ఉంటే ఈ సంవత్సరం ఆరవ స్థానంలో నిలిచిందని, ఇది చాలా గొప్ప విషయం అని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో క్రీడా మైదానం, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన డ్రాప్ అవుట్స్ ఉండటాన్ని గమనించామని, ఈ పరిస్థితి చక్కదిద్దడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను ఒకచోటకు చేర్చి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ప్రతి విద్యార్థి ఈ విజయ పరంపరను, కొనసాగించాలని అప్పుడే వారు అనుకొన్న లక్ష్యాలను చేరుకోగలుగుతారని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, వాటిని పేపర్ పై వ్రాసుకోవటమే కాక, లక్ష్యానికి అవసరమైన కృషి, క్రమశిక్షణ, హార్డ్ వర్క్ తోడైతేనే వాటిని ని సాధించడం వీలవుతుందని అన్నారు.

తాము సాధించిన విజయాల ద్వారా తమ జిల్లాకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టే విధంగా కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాల్లో కి వెళ్లిన తరువాత తాము పుట్టిన ఊరుని, తన తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవాలని వారి అభ్యున్నతికి పాటుపడాలని ఆమె చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న ఎంతోమంది మహనీయులు ఈరోజు గొప్ప స్థానంలో ఉన్నారని, దీనిని ప్రతి విద్యార్థి గమనించి ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను, అవకాశాలను అందిపుచ్చుకొని వారి ఎదుగుదలకు బాటలు వేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ.. కఠోర శ్రమ, క్రమశిక్షణ విజయానికి అత్యంత అవసరమని చెప్పారు. అనేక రకాలైన ఉద్యోగ అవకాశాలు, వృత్తులు ఉన్నాయని వాటిపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. యు పి ఎస్ సి పరీక్షలలో వచ్చే ప్రశ్నలు అత్యంత కఠినంగా ఉంటాయి అనేది అపోహని, శరీరంలో రక్తం ఏ రంగులో ఉంటుంది అనే ప్రశ్న యుపిఎస్సి లో అడిగితే మనకు సమాధానం తెలిసినా ఎరుపు నిజం కాదేమో, ఇంత సులభమైనది ఇవ్వరు కదా అని వేరే సమాధానం ఎంచుకుంటామని, ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాజమహేంద్రవరం అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే నేపథ్యంలో విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చినట్లు చెప్పారు. విద్యార్థులకు ఆదర్శవంతమైన భావాలను నేర్పే దిశలో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్, మధ్యాహ్నం భోజనం పథకానికి శ్రీమతి డొక్కా సీతమ్మ పేర్లను పెట్టినట్లు చెప్పారు.. ఉన్నత స్థాయిలో ఉన్న విద్యార్థులు, పుట్టిన ఊరు, కన్న తల్లిదండ్రులను మర్చిపోకుండా కృతజ్ఞత భావంతో ఉండాలని ఆయన తెలియజేశారు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ దెబ్బతిందని చెప్పారు. "ఒక చెడ్డ వ్యక్తి చేయకూడని పనులు చేస్తూ, జీవితంలో ఒక మంచి గుణపాఠం నేర్పుతాడని" ఆల్బర్ట్ ఐన్స్టీన్ అన్నమాటలు గత ప్రభుత్వానికి సరిపోతాయని చెప్పారు. జాతీయ విద్యా విధానాన్ని అందిపుచ్చుకునే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. ఇకనుంచి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ చెప్పిన విషయాన్ని రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో తూర్పుగోదావరి జిల్లా 23వ స్థానం నుంచి ఆరవ స్థానానికి ఎదగడం అభినందనీయమన్నారు. సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ పాఠశాలల్లో 90 శాతానికి పైగా ఫలితాలు వచ్చాయని, కానీ గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఇంకా పరిస్థితి మెరుగుపడాలని అన్నారు. రాజమహేంద్రవరం గ్రామీణ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ తాము విద్యనభ్యసించే సమయంలో పాఠశాలలు, నల్లబల్లలు లేవని చెప్పారు. 1985లో ఎన్టీఆర్ ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. కేంద్ర సర్వీసులలో తెలుగువారి శాతం తక్కువగా ఉందని, అఖిల భారత సర్వీసులో తెలుగు విద్యార్థులు చేరాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రైవేట్ పాఠశాలల్లో చేరి డబ్బు వృధా చేసుకోవద్దని హితవు చెప్పారు. శాసన పరిషత్ (మండలి) సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీలను ఏర్పాటు చేసిన ఘనత నాటి ప్రధాని వాజ్ పేయి కి దక్కుతుందని చెప్పారు. ఆయన హయాంలో లో రాష్ట్రంలో 45 వేల పాఠశాలల్లో ఒకేసారి పేరెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించారని, ఏకరూప దుస్తులు(యూనిఫామ్), మధ్యాహ్న భోజనం తో పాటు కంప్యూటర్ విద్య కూడా ప్రవేశపెట్టారని చెప్పారు. సమగ్ర శిక్ష అభియాన్ కింద ఏడాదికి 3500 కోట్లు చొప్పున 2000 సంవత్సరం నుంచి నేటి వరకు 75 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందని చెప్పారు. మరుగుదొడ్ల నిర్వహణకు ప్రత్యేకంగా నిధులు ఇస్తున్నారని చెప్పారు. అవార్డులు పొందిన వారు విద్యా అంబాసిడర్లుగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ మాట్లాడుతూ విద్యలో స్పర్ధ, వ్యాపారంలో వైరం ఉండాలని అన్నారు. విద్య ద్వారా సమానత్వం వస్తుందని చెప్పారు. నిడదవోలు ప్రభుత్వ కళాశాల విద్యార్థిని భావన సీఈసీ లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించిందని, అవార్డు గ్రహీతల్లో అమ్మాయిలు అధికంగా ఉన్నారని చెప్పారు. తొలుత మా తెలుగు తల్లికి మల్లెపూదండ ప్రార్థన గీతం ఆలపిస్తూ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, రాజమండ్రి రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణా నాయక్, కొవ్వూరు డివిజనల్ అధికారిణి ఆర్ సుస్మిత, జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కె. వాసుదేవరావు, పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి నాగమణి, అవార్డు గ్రహీత విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, పలువురు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాలయాలలో అధిక ఫీజులను అరికట్టాలి

## సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు



**జగ్గయ్యపేట జూన్ 9 మనం న్యూస్** :జగ్గయ్యపేట మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సిపిఐ పట్టణ సమితి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణం,నియోజకవర్గ పరిధిలలో గల కార్పొరేట్,ప్రైవేటు పాఠశాలలు,కాలేజీలు ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభం అయిందని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ఇదే అదునుగా కార్పొరేట్,ప్రైవేటు విద్యాలయాల యజమానులు అందినకాడికి అధిక ఫీజులు వసూలు చేయడానికి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి యల్.కె.జి నుండి పీజి వరకు వెల రూపాయల నుండి లక్షలలో వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఫీజులను నియంత్రించే ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తోందన్నారు.ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం క్లాసుల వారీగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను ప్రతి ప్రైవేటు విద్యాసంస్థలలో కనబడేలా బోర్డులను ఏర్పాటు చేయాలి.బుక్స్ మీద వ్యాపారం చేస్తూ అధిక వసూలు చేస్తున్న విద్యా సంస్థల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.దీనితో పాటు ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులు కట్టిన ఫీజులకు రశీదులను అందించాలన్నారు.తల్లికి వందనం డబ్బులను వెంటనే విడుదల చేయాలన్నారు.అధిక ఫీజులు వసూలు చేసే యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి.అధిక ఫీజులు వసూలు నివారించడానికి టోల్ ఫ్రీ నెంబర్ ని ప్రతి ఒక్కరికి కనబడేలా ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, షేక్ కరీం,మెటికల శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

